ప్రతిపక్షం
www.prathipaksham.in

ఆదివారం 26.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 215 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

మూడో వన్డేలో టీమిండియా అద్భుత విజయం 12

రాష్ట్ర ఖజానాకు 'మద్యం' కిక్కు

అర్జీలు తగ్గినా ఆదాయం సూపర్

సమకూరిన రాబడి రూ.2,854 కోట్లు



- గతం కంటే రూ.214 కోట్లు ఆదనం
- అత్యధికంగా రంగారెడ్డి డివిజన్ లో దరఖాస్తులు
- అతి తక్కువగా ఆదిలాబాద్ డివిజన్ పరిధిలో
- 27న జిల్లా కలెక్టర్ల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక
- మధ్యం టెండర్లపై హైకోర్టులో ముగిసిన వాదనలు
- సోమవారం డ్రా తీసుకోవచ్చన్న హైకోర్టు ధర్మాసం
- రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న ఆబ్కారీ శాఖ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 25: రాష్ట్రంలో మద్యం దుకాణాల కోసం ఆబ్కారీ శాఖ చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ద్వారా ఖజానాకు పెద్ద మొత్తంలో ఆదాయం వచ్చింది. గత నెల 26 నుంచి ఈ నెల 23 వరకు రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల కోసం ఎక్సైజ్ శాఖ దరఖాస్తులు స్వీకరించింది. ఒక్కో దరఖాస్తునకు తిరిగి ఇవ్వని రుసుం కింద రూ. మూడు లక్షలు వసూలు చేసింది. 2023లో 1 లక్ష 32 వేల దరఖాస్తుల ద్వారా రూ.2,640 కోట్లు ఆదాయం వచ్చింది. గతం కంటే ఈసారి రూ.214 కోట్లు ఎక్కువ ఆదాయం సమకూరింది. వైన్‌షాపులకు 97,137 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులు తగ్గినప్పటికీ రూ. మూడు లక్షలు ఫీజు పెంచడం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.2,854 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ

..:: మిగతా 2లో

డీసీసీ అధ్యక్షుల జాబితా రెడీ

నేడో రేపో ఏఐసీసీ ప్రకటన జారీ

ఎంపికపై అధిష్టానం సీరియస్ చర్చలు

- పాల్గొన్న సీఎం, డీసీఎం, టీపీసీసీ చీఫ్
- భేటీకి హాజరైన మీనాక్షి, విశ్వనాథన్
- సామాజిక న్యాయానికి అధిక ప్రాధాన్యం
- పని చేసే సమర్థ నాయకులకే పట్టం
- క్రమశిక్షణ, అనుభవం పరిగణనలోకి
- కొత్త నాయకత్వం, యువతకు అవకాశం
- ఇతర పదవులలో ఉన్నవారికి నో చాన్స్
- కాంగ్రెస్ పార్టీ బలోపేతం పైనా నిశిత దృష్టి
- కీలక భేటీ తరువాత పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 25: డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. గతంలో ఎన్నడు లేని విధంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం పై ఆ పార్టీ పెద్ద ఎత్తున అభిప్రాయ సేకరణ చేసింది. జిల్లాలలో సమావేశాలు, చర్చలు నిర్వహించింది. కార్యకర్తల అభిప్రాయాలు సేకరించేందుకు వేరే జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులను ఇన్చార్జిలుగా నియమించారు. ఈ సమావేశాలలో పోటీ పడే అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసి ఏఐసీసీ కి పంపారు. శనివారం నాడు ఢిల్లీలో డీసీసీ అధ్యక్షుల నియామకంపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణు గోపాల్ తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ జాబితాపై విస్తృతంగా పరిశీలించారు. ఈ భేటీలో రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ

..:: మిగతా 2లో

ఇప్పటికే పార్టీలో ఇతర పదవులలో కొనసాగుతున్న వారికి డీసీసీ అధ్యక్ష పదవి దక్కకుండా స్పష్టమైన నిబంధనను కాంగ్రెస్ అధిష్ఠానం అమలు చేస్తోంది. ఈ విషయంపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 'ప్రస్తుతం ఇతర పదవులలో ఉన్నవారికి డీసీసీ పదవి ఇవ్వకూడదన్న నియమం ఉంది. అలాంటి వారికి ఈ పదవి రాదు' అని తేల్చి చెప్పారు. ఈ నిబంధన పార్టీలో కొత్త నాయకత్వానికి, యువతకు అవకాశాలు కల్పించడంలో తోడ్పడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తం మీద, డీసీసీ అధ్యక్షుల నియామకంలో కఠినమైన మార్గదర్శకాలను పాటించడం ద్వారా పార్టీ బలోపేతానికి, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు.

బిహార్‌లో లాలూ రాజకీయానికి కాంగ్రెస్ షాక్

'సమోసాలో ఆలూ ఉన్నంత కాలం బిహార్ లో లాలూ ఉంటాడని' గతంలో తన హవా బీభత్సంగా సాగుతున్నప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ అనేవారు. ఇప్పుడు తన హవా అలాగే కొనసాగిస్తున్నారు.

11

చొరబాటు దారులను తరుముతాం

కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో ఉన్న ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వస్థలాలకు తిరిగి పంపిస్తామని తెలిపారు.

11

అమరుల ఆశయాలు నెరవేరలేదు

- ప్రతి కుటుంబానికి 'కోటి' ఇవ్వాలి
- జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్
- గన్ పార్క్ వద్ద అమరుల స్మారకానికి నివాళులు
- 20 యేండ్లుగా కేసీఆర్, బీఆర్ఎస్ కోసం పనిచేశా
- నిజామాబాద్ బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి
- గెంటేశారని, ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా
- ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా
- జనంబాట ప్రారంభ కార్యక్రమంలో కల్వకుంట్ల కవిత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 25 : అమరుల కుటుంబాలకూ, తెలంగాణ ఉద్యమ కారులకు న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గన్ పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమ అమరుల స్మారక స్థూపానికి ఆమె నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ "తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల ఆశయాలు నెరవేరలేదు. వారి కుటుంబాలకు సరైన న్యాయం జరగలేదు. అందుకే వారందరికీ చేతులెత్తి క్షమాపణ కోరుతున్నానని' అన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1,200 మంది ప్రాణత్యాగం చేశారని అసెంబ్లీలోనే ప్రకటించారనీ, అయితే ఇప్పటివరకు కేవలం 580 కుటుంబాలకే పరిహారం అందిందని ఆమె విమర్శించారు. ప్రతి అమరుని కుటుంబానికి

..:: మిగతా 2లో

ఆ మొబైల్ ఫోన్లే ప్రాణాలు తీశాయా?!

ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదం

దర్యాప్తులో సంచలన విషయాలు బయటకు

- పేలిన 234 మొబైల్స్ తో కూడిన పార్సిల్!
- అందుకే తీవ్రత పెరిగిందని అనుమానం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 25: ప్రయివేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్న టేకూరు వద్ద ఘోర ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. మాటలకందని ఈ విషాదంలో 19 మంది సజీవ దహనం అయ్యారు. ఈ ఘటన ఎన్నో కుటుంబాలలో విషాదాన్ని నింపింది. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మరో కొత్త విషయం బయటకు వచ్చింది. బస్సు లగేజీ క్యాబిన్‌లో వందల సంఖ్యలో మొబైల్ ఫోన్లు ఉన్నట్లు గుర్తించారు. రూ.46 లక్షలు విలువైన దాదాపు 234 మొబైల్ ఫోన్లతో కూడిన పార్సిల్ ఉన్నట్లు గుర్తించారు. బస్సు ఢీ కొట్టగానే బైక్ పెట్రోల్ ట్యాంక్ మూత ఊడి అందులోని పెట్రోల్ మొత్తం

..:: మిగతా 2లో

బళ్లారిలో దొరికిన శబరిమల బంగారం

శబరిమల గోల్డ్ కేసు కీలకమలుపు తిరిగింది. ఆలయంలో మాయమైన బంగారం కర్ణాటకలోని బళ్లారిలో పట్టుబడడం తీవ్ర కలకలం రేపింది. కేరళ సిట్ 476 గ్రాముల పసిడిని స్వాధీనం చేసుకుంది బళ్లారికి చెందిన రొద్దం జువెలర్స్‌ను సీజ్ చేశారు.

11

దారి మళ్లిన 'జీవిత బీమా' నిధులు

- అదానీ కంపెనీకి మేలు చేసేందుకే
- 30 కోట్ల మంది 'పొదుపు' దుర్వినియోగం
- ఇప్పుడిప్పుడే నిజాలు బయటపడుతున్నాయి
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబర్ 25: ఎల్ఐసీ పాలసీదారుల పొదుపు నిధులను కేంద్రం దుర్వినియోగం చేసిందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. దాదాపు 30 కోట్ల మంది జీవిత బీమా పాలసీదారుల పొదుపును దారి మళ్లించిందని తీవ్ర ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ కు ప్రయోజనం చేకూర్చేందుకు సామాన్య పౌరుల జీవితకాల

..:: మిగతా 2లో



తెలుగు రాష్ట్రాలకు వాయు'గండం'

- ముంచుకొస్తున్న 'మొంథా' తుఫాను
- తీవ్ర తుఫానుగా మారనున్న వాయుగుండం
- సోమవారం అది తీరం దాటే అవకాశం
- మూడు రోజులు అతి నుంచి భారీ వానలు
- హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 25: మొంథా తుఫాను ముప్పు ముంచుకొస్తోంది. బంగాళాఖాతంలో అల్పపీడనం తీవ్రంగా బలపడి వాయుగుండంగా మారిందని, దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా ఏపీకి ఎక్కువగా ముప్పు ఉందని పేర్కొంది.. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జాగ్రత్తగా ఉండలంటూ శనివారం ఐఎండీ ప్రకటన విడుదల చేసింది. తీవ్ర వాయుగుండంగా మారి ఏపీ తీరాన్ని తాకే అవకాశం ఉందని పేర్కొంది. ఈనెల 28 సాయంత్రం తుఫాను కళింగపట్నం - మచిలీపట్నం మధ్య కాకినాడ సమీపంలో తుఫాను తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. వాయుగుండం ఆదివారానికి తీవ్ర వాయుగుండంగా, సోమవారం తుఫానుగా, 8 నాటికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. తుఫాన్ హెచ్చరికలతో అధికార యంత్రాంగం

..:: మిగతా 2లో

ఢిల్లీలో మరో ఎన్‌కౌంటర్

ఢిల్లీలోని మెహ్రౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులకు వాంటెడ్ క్రిమినల్ కోకు పహాడియాకు మధ్య ఎన్కౌంటర్ జరిగింది. నిందితుడి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం తరలించారు.

11